క్లుప్తంగా

అవిశ్వాసం పెట్టాలని వినతి

కోదాడరూరల్ : మండల పరిధిలోని అడ్లూరు సర్పంచ్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ ఐదుగురు వార్డు సభ్యులు గురువారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. అయితే అడ్లూరు సర్పంచ్ ఇటీవల మృతి చెందడంతో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉప సర్పంచ్‌గా ఉన్న లచ్చిరెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. మొత్తం 8 వార్డులున్న పంచాయతీ పాలకవర్గంలో ఐదుగురు వార్డు సభ్యులు లచ్చిరెడ్డికి వ్యతిరేకంగా అవిశ్వాసం పెట్టాలని 7వ వార్డు సభ్యుడు కందుకూరి తిరపయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వార్డు సభ్యులు యరగాని సౌందర్య, గువ్వల వెంకటరమణ, పాశం మంగమ్మ, జంగం శాంతకుమారి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీపై సమీక్ష సమావేశం

చిలుకూరు : రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసే రంజాన్ తోఫాను మండలంలో అర్హత కలిగిన వారిని గుర్తించి అందజేయాలని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. గురువారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో రంజాన్ తోఫా పంపిణీపై మండలంలోని 9 మసీదుల ముస్లిం పెద్దలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా 9 మసీదులకు సంబంధించి 190 రంజాన్ తోఫాలు వచ్చినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారి జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఆరవ తరగతిలో ప్రవేశానికి 16న పరీక్షలు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల ఆదర్శ పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి ఈనెల 16వ తేదీన పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8, 9, 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 16న ఉదయం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహణ, 7, 8, 9, 10వ తరగతుల ప్రవేశానికి 2 గంటల నుంచి 4 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను మీ సేవా సెంటర్‌లో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ వెంకారెడ్డి

హుజూర్‌నగర్ : ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆర్డీఓ వెంకారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కంచి మాట్లాడారు. వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బాబాషర్ఫొద్దీన్, సిబ్బంది విజయ్‌కుమార్, ప్రకాష్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్, నాయకులు

చిలుకూరు : అంబేద్కర్ జయంతి సందర్భంగా చిలుకూరులోని రావినారాయణరెడ్డి కాలనీలో మాల మహానాడు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు అంబేద్కర్ జయంతి రోజు (శుక్రవారం) బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, నిర్వాహకుడు చేపూరి కొండలు, నాయకులు కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, నర్సయ్య, పాషా, పూర్ణచందర్‌రావు, నాగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



నృత్య కళలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేస్తున్న నాగేశ్వరరావు

కోదాడఅర్బన్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా విద్యార్థినులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉత్సవాల ముగింపు సందర్భంగా కళాశాల చైర్మన్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, కోఆర్డినేటర్ నాగరాజు, జి.నాగేశ్వరరావు, వెంకటేశ్, రంగారావు, పీడీటీ శ్రీను, అబ్దుల్ మన్నన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

- వేసవిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు జరిగే అవకాశం
- వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న అధికారులు
- నాణ్యమైన విద్యుత్ పరికరాలు ఉపయోగిస్తే మేలు
- లోడ్ సర్క్యూట్ బ్రేకర్లు తప్పనిసరి



నడిగూడెంలో ఇటీవల విద్యుత్ అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

నడిగూడెం : మారుతున్న కాలనుగుణంగా విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. చేతిలో ఉండే సెల్ ఫోన్ వాడకం దగ్గర నుంచి ఇంట్లో వంట చేసే పరికరాలతో పాటు ప్రయాణించే వాహనానికి కూడా విద్యుత్ అవసరం పడుతోంది. అయితే రోజువారి జీవితంలో విద్యుత్ ఎంత అవసరమో, అదమరిస్తే అంతకన్నా ఎక్కువ ప్రమాదాలే జరుగుతున్నాయి. రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ వినియోగంతో పాటు ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. ఇక ప్రస్తుత వేసవి ఉష్ణోగ్రతలకు విద్యుత్ వినియోగం అధికమైంది. గృహోపకరణాలు, వైరింగ్‌లో లోపాలు, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుల కారణంగా వినియోగదారులకు తెలియకుండా నష్టం జరుగుతోంది.

లోడ్ సర్క్యూట్ బ్రేకర్లతో..

ప్రజలు విద్యుత్ వినియోగం, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ ఉపకరణాలు మరమ్మతులకు గురైతే వెంటనే అప్రమత్తం కావాలని అంటున్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లు కొనుగోలు చేయాలి. దీంతో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో విద్యుత్ తీగలు వేడెక్కే అవకాశం ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఇంటికి వాడే విద్యుత్ తీగలు, పరికరాలు, ఐఎస్‌ఐ మార్క్‌వి మాత్రమే వినియోగించాలి. విద్యుత్ లోడ్ అంతా ఒకే ఫ్యూజ్‌పై పడకుండా చూసుకోవడం మంచిది. విద్యుత్ వినియోగించే ఉపకరణాలు బట్టి తగిన సామర్థ్యం ఉన్న తీగలు, పరికరాలు వినియోగించాలి. ఇళ్లల్లో లోడ్ సర్క్యూట్ బ్రేకర్లు వేసుకుంటే అధిక లోడ్ వచ్చినప్పుడు ట్రిప్ చేసి, ప్రమాదాన్ని హెచ్చరిస్తాయి. కాగా మండలంలో గృహ విద్యుత్ కనెక్షన్‌లు 10,300 ఉండగా, వ్యవసాయ కనెక్షన్‌లు 6500 ఉన్నాయి.

పాత వైర్లను తొలగించాలి

ఇళ్లల్లో ప్రమాదకరంగా ఉన్న పాత వైర్ స్థానంలో కొత్త వైర్ ఏర్పాటు చేయించుకోవాలి. విద్యుత్ పనుల్లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ చేతనే వైరింగ్ చేయించుకోవాలి. సరైన ఎర్త్ లేకపోతే విద్యుత్ ఉపకరణాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఒకేచోట ఎక్కువ ప్లగ్‌లు వినియోగించడంతో కూడా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. విద్యుత్ వినియోగంపై అవగాహన చేసుకుని అప్రమత్తంగా ఉండాలి.

– ఎస్‌కే.సైదా, ఏఈ, నడిగూడెం

రంజాన్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడఅర్బన్ : మదీనా మసీదులో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లం

కోదాడఅర్బన్ : రంజాన్ పండుగను ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం కోదాడలోని 16వ వార్డులో గల మదీనా మసీదులో రంజాన్ తోఫాను (దుస్తులు) పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పండుగలకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.శ్రీనివాసశర్మ, ఎంపీపీ చింత కవిత, కౌన్సిలర్లు ఎస్‌కే షఫీ, కల్లూరి పద్మజ, బీఆర్‌ఎస్ నాయకులు నాగేశ్వరరావు హుస్సేన్, మధు, నయీం, అబ్బు, మోసీన్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : ప్రస్తుత వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. హరితహారం భాగంగా నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించి కాపాడాలన్నారు. అనంతరం పలువురు మండల అధికారుల నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు తెరలేపిన ఎమ్మెల్యే

- కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని మద్యం దుకాణాల నుంచి ఎమ్మెల్యే అక్రమ వసూళ్లకు తెరలేపాడని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, పీసీసీ మాజీ సభ్యుడు సాముల శివారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశముఖ్, పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఎంపీ ఉత్తమ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. అక్రమ వసూళ్ల విషయం మద్యం దుకాణదారులే ఎంపీ ఉత్తమ్‌కు తెలిపారని చెప్పారు. మద్యం దుకాణాల నుంచి అక్రమంగా వసూళ్లు చేయడంతో మద్యం ధరలు విపరీతంగా పెరిగి అది సామాన్యులపై భారం పడుతుందని చెప్పారు. మద్యం దుకాణదారులు, బెల్టు దుకాణాల వారు ప్రభుత్వం నిబంధనల, ధరల ప్రకారం మద్యం విక్రయించకపోతే ఆయా మద్యం దుకాణాల వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాకునూరి భాస్కర్ రెడ్డి, మోతీలాల్, జక్కుల మల్లయ్య, యడవల్లి వీరబాబు, ముశం సత్యనారాయణ, పెద్దబ్బాయి, చింతకాయల రాము, భీమిశెట్టి గిరీష్, గోపి, దొంతగాని జగన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు వేసి వినూత్న నిరసన



చిలుకూరు : ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

చిలుకూరు : బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినా నేటికీ రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గురువారం రెండో రోజు మండల పరిషత్ కార్యాలయంలో ముగ్గులు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

గరిడేపల్లి : నాలుగు సంవత్సరాల ప్రొబిషన్ పిరియడ్ పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గురువారం కేక్ కట్ చేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ వనజలకు వినతిపత్రం అందజేశారు. ఎంపీఓ మౌలానా, జూనియర్, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

కంటి వెలుగుతో అంధత్వ నివారణ



నడిగూడెం : రామాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తుందని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. గురువారం మండల పరిధిలోని రామాపురం, బృందావనపురం గ్రామాలలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా అధికారి డాక్టర్.కళ్యాణ్‌చక్రవర్తి, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, డాక్టర్.అనిత, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, సర్పంచ్‌లు గుజ్జ అనసూర్యమ్మ, బెల్లంకొండ హనుమయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : కంటి వెలుగును గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ధారావత్ సునీతాలాలూనాయక్ కోరారు. గురువారం మండలంలోని కామంచికుంటతండాలో కంటి వెలుగు కేంద్రాన్ని జెడ్పీటీసీ జగన్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదానాయక్, కార్యదర్శి సరిత, వార్డు సభ్యులు సునిత, కోటమ్మ, సంధ్య, రాయసల్,'సరిత, పత్యా, రవి, తండా పెద్దలు బాబు, చంటి, మంగ్యా, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ 132వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, యాదగిరి, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, కోటిరెడ్డి, సఫీయా, వెంకటకృష్ణ, శంకర్ తదితరులున్నారు.

'బలగం' ప్రదర్శన

మోతె : మండలంలోని హుస్సేనాబాద్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. చిత్రంలోని పలు సన్నివేశాలు గ్రామస్తులని కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, యూత్ సభ్యులు బొడ్డు నర్సింహ, దండుగుల శేఖర్, చక్రాల వెంకన్న, కొత్తూరు సతీష్, బుచ్చి లింగయ్య, దండుగుల రాజు, బి.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయరాఘవపురంలో..

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో ఆ గ్రామానికి చెందిన స్వర్గీయ అలవాల జానకిరాములు జ్ఞాపకార్థం ఆయన కుమారులు బుధవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. దీంతో గ్రామస్తులు సినిమాను ఆసక్తిగా తిలకించారు. సినిమా ప్రదర్శనకు సహకరించిన గ్రామపెద్దలు గన్నా లక్ష్మీనారాయణ, మేకల లక్ష్మీనారాయణకు జానకిరాములు కుమారులు ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

హుజూర్‌నగర్‌రూరల్ : బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగగిరి – అమరవరం వరకు 2 కిలోమీటర్లు మేర ఎంఎంఆర్ నిధులు రూ.49 లక్షలతో వేస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. అయన వెంట టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుండా బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఉస్తెల లింగారెడ్డి, గుజ్జుల అంజిరెడ్డి, నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్, కార్యదర్శి సైదులు తదితరులు ఉన్నారు.

శ్రీధర్‌కు సన్మానం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల వ్యవసాయ కమిటీ నూతన చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌ను గురువారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమావత్ దిప్లానాయక్, నాయకులు బట్టు మధు, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, సైదులు, శ్రీధర్, రవి పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కోదాడ : అపరిష్కృతంగా ఉన్న రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15, 16వ తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు శివరామయ్య, వీరబాబులు గురువారం ఒక ప్రకటనలో కోరారు.

బొమ్మగాని మృతికి సంతాపం

చిలుకూరు : సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకుడు బొమ్మగాని వెంకటయ్య మృతి పట్ల గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య సంతాపం తెలిపారు. గురువారం ఆయన చిలుకూరులో విలేకరులతో మాట్లాడారు. బొమ్మగాని వెంకటయ్య గీత పనివారల సంఘానికి చేసిన కృషి ఎనలేనిదన్నారు.

రైతులను ఆదుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం



చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



మఠంపల్లి : పెదవీడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



కోదాడరూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యం

చిలుకూరు : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం చిలుకూరులో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో డీపీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణనాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్, ఏఓ శ్రీధర్, కందుకూరి గురుమూర్తి, స్వరూప, కోటేశ్వరి, సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కోదాడరూరల్ : రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని చిమిర్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం నల్లబండగూడెంలో, రెడ్లకుంటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారిశేషు, పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, ఎంపీటీసీ యరమాల క్రాంతి, మాజీ సర్పంచ్ గడిపుడి శ్రీకాంత్, మల్లెల పుల్లయ్య, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

మోతె : మండల పరిధిలోని మామిళ్లగూడెం, విభళాపురం, బుర్కచర్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాపుగల్లులో స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నంబూరి సూర్యం మాట్లాడారు. సంఘం సీఈఓ జానిమియా, డైరెక్టర్‌లు ఉన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పార్వతీకొండానాయక్ కోరారు. గురువారం మండలంలోని పెదవీడు, బాడవాతండా, వరదాపురంలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ జగన్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, ఎంపీడీఓ జానకిరాములుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సయ్యద్ బీబీకుతుబ్, గోవింద్‌నాయక్, బచ్చలకూరి అఖిలబాబు, ఎంపీటీసీ దారావత్ శారీనాయక్, ఏపీఓ ఉమా, ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు భవన్, ఝాన్సీ, కోటానాయక్, రైతులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పద్మ, సర్పంచ్ శంకర్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, శంభిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం



హుజూర్‌నగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

మునగాల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) నిరంతర పోరాటం చేస్తుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి అన్నారు. ఏఐకేయస్ 88వ వార్షికోత్సవం సందర్భంగా మునగాలలో గురువారం ఆయన జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని చేసిన ప్రయత్నాన్ని రైతు సంఘాల పోరాటంతో ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దేవరం శ్రీనివాసరెడ్డి, గడ్డం వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

చిలుకూరు : మండల కేంద్రంలో అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. అనంతరం రైతు సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముక్కా వీరబాబు, కస్తూరి సత్యనారాయణ, కాశయ్య, వెంకటయ్య, మౌనిక, పార్వతి, సరోజిని, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

హుజూర్‌నగర్ : డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హుజూర్‌నగర్‌లో ఎర్రజెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.వాసుదేవరావు, పాలకూరి బాబు, దేవరం మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, డి.సత్యనారాయణ, ఎస్.కృష్ణ, డి.వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలి

మునగాల : మంచిర్యాలలో ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన సత్యాగ్రహ బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, నాయకులు ఎలియాస్ బోస్, గంగుల హరిబాబు, ప్రవీణ్‌కుమార్, వెంకట్ పాల్గొన్నారు.

16 నుంచి మహాసభలు

గరిడేపల్లి : తిరుపతిలో ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించబోయే అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ కోరారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రకుంట గ్రామంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో అఖిల భారత మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రేగట్టే అరవింద్‌రెడ్డి, చింతమళ్ల అంజయ్య, నందిపాటి శ్రీను, సైదులు, నాగరాజు, లింగయ్య, జానకిరాములు, బత్తిని మణికంఠ, రమేష్ తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం



నేరేడుచర్లలో ఇంటింటికి సీపీఐని ప్రారంభిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో నిత్యావసర ధరలు పెనుభారంగా మారి పేద ప్రజలు జీవనం కొనసాగించడం కష్టంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, లక్ష్మి, వెంకన్న, అంబటి భిక్షం, జానయ్య, పున్నయ్య, కనకయ్య, వెంకన్న తదితరులున్నారు.

సభను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలో సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించే ప్రజా చైతన్య యాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా నాయకుడు ఉస్తెల నారాయణరెడ్డి కోరారు. బీజేపీకో హటావో దేశ్‌కో బచావోలో భాగంగా ఇంటింటికీ సీపీఐ వాల్ పోస్టర్‌ను గురువారం చింతలపాలెంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, జిల్లా నాయకురాలు ఉప్పతల కోటమ్మ, సీపీఐ నాయకులు పాపిరెడ్డి, యలమంద, చింతిరాల రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలి

గరిడేపల్లి : రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించి లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లేశ్వరి, సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, నాయకులు అప్పయ్య, అంజిరెడ్డి, రంగారెడ్డి, తిరుపతయ్య, వీరస్వామి, సైదులు, నబీసాహెబ్ ఉన్నారు.

ఖబరస్తాన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

కోదాడఅర్బన్ : పట్టణంలోని ఖబరస్తాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ముస్లిం మైనార్టీ నాయకులు అన్నారు. ఖబరస్తాన్‌లో పట్టణ ప్రగతి నిధులు రూ. 30లక్షలతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను గురువారం వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి సత్యబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్, నయీం, షఫీ, నాగేశ్వరరావు, మధు, మోశిన్ బాబా, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో ఇఫ్తార్ విందు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మజీద్‌లో మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా అబ్దుల్ రహీం, మౌలానా గౌస్, ఎస్‌డీ ఖాసీం, ఖాజా మొయినుద్దీన్, అబ్దుల్ సత్తార్, ఫహీమ్, బషీర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా వాసవీ, వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిస్ట్రిక్ 104 ఏ గవర్నర్ వి.గురుమూర్తి గురువారం ప్రారంభించారు. లోకేష్, సూర్య, వెంకయ్య, ముక్కా పృథ్వీకుమార్, నాగేశ్వరరావు, సుభాషిణి, లక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న శోభ

నేరేడుచర్ల : బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వైకుంఠాపురంలో మాల మహానాడు నాయకురాలు వనపట్ల శోభ మహిళలకు గురువారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు తొక్కిళ్ల నాగార్జున, మహిళలు రమణ, ప్రమీల, సంధ్య, శైలజ, నీలమ్మ, సరోజ, సాలమ్మ తదితరులున్నారు.